సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 157 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 29 అక్టోబర్ 2025 | పేజీలు : 04



## మీకేమి అనిపిస్తోందో..
# అదే నిజం

- ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

4 లో



# పోలీసులు మన శ్రేయోభిలాషులు

- సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీస్ ఒక్కడే...
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- విద్యార్థులను ఆకట్టుకున్న ఓపెన్ హౌస్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు మన శ్రేయోభిలాషులని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఓపెన్ హౌస్ వీక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుంచి వచ్చిన విద్యార్థులకు.. పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పాజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా.. సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండేరి చేతన్, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# హరీశ్‌రావును ఓదార్చిన కేసీఆర్

- సత్యనారాయణకు పలువురి నివాళి

3 లో



# చెకుముకి సైన్స్ సంబురాలు 2025

**పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా జన విజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ 2025 గోడ పత్రికను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గారి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం జనగామలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు,జనగామ జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి వివరాలు తెలియజేస్తూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12,13,14 తేదీలలో మూడు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు. చెకుముకి ప్రశ్నపత్రాలు కావలిసిన వారు ఆయా మండలాల చెకుముకి కన్వీనర్ లను సంప్రదించాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం క్రింది మొబైల్ నెంబర్ లను 9346402030, 9989354662, 9441770993, తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు కెయల్ మర్రెడ్డి, రసాల బాలరాజు, బండోజు శ్రీనివాస్ చారి,సానికె సత్తయ్య, గోపు శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేటలో పైపులైన్ లీకేజీ

**ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**బచ్చనపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని రెండో వార్డులో ఇందిరానగర్ వెళ్లే రోడ్డుపై గత నెల రోజులుగా తాగునీటి పైపు లీకేజీ కొనసాగుతోంది. లీకేజీ కారణంగా నీరు రోడ్డంతా వ్యాపించి, ఆ ప్రాంతం మొత్తం నీటితో నిండిపోతోంది. దీంతో పాదచారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పైపు లీకేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.




## విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై

# అవగాహన ఉండాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**వరంగల్, మన చౌరాస్తా :** ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై అవగాహన అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ మనందరి బాధ్యత అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పై అవగాహన కల్పించడం, అటవీ శాఖ సహకారంతో విజిలెన్స్ అంశంపై విరివిగా మొక్కలు నాటడం, పబ్లిక్ సెక్టార్ , బ్యాంకులలో నైతిక పద్ధతులు, పారదర్శకతను ప్రోత్సహించడం, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, విజిలెన్స్ ఉద్యోగులు, విద్యార్థులతో వాకథాన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై విద్యార్థులచే క్విజ్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత, పారదర్శకతను ప్రోత్సహించడంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను పాల్గొనేలా చేయడం. అవినీతి అవకాశాలను తగ్గించడానికి వ్యవస్థలు, ప్రక్రియలను బలోపేతం చేయడం. అవినీతి రహిత సమాజం కోసం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, విజిలెన్స్ ఎన్ఫోర్గ్జ్ మెంట్ ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సులు

# నిర్వహించాలని వినతి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలంలోని వ్యవసాయ రైతులందరికి ఈ యాసంగి సీజన్ లో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరుతూ మంగళవారం మండల అగ్రికల్చరల్ ఏవోకు వినతిపత్రం అందించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ మండలంలో యాసంగిలో ఎక్కువగా వరి, మొక్కజొన్న పంటలు. రైతులు వేస్తారని, వారికి అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముడిక బీమయ్య, సాదం రామరాజు, ఊరడి లింగయ్య పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేత పాడే మోసిన ఎర్రబెల్లి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పెద్ద వంగర మండలంలోని చిన్నవంగర గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాకనాటి సోమారెడ్డి మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి దహన కార్యక్రమంలో పాల్గొని పాడే మోసారు.





## వరంగల్ రైల్వే స్టేషన్‌లో

# డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు

**వరంగల్, మన చౌరాస్తా :** మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ సతీశ్ సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్ఐ శివ కేశవులు, ఆర్ఎస్ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మోడల్ హౌస్‌ను పరిశీలన

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** లింగాలఘణపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్న తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న మోడల్ హౌస్‌ను జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు (శివకుమార్), గృహ నిర్మాణ సంస్థ డీఈ, ఏఈ, మండల పంచాయతీ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు గృహ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొల్లూరి నర్సింహులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు.

# సత్యనారాయణకు ఘన నివాళి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నేత తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హైదరాబాదులోని వారి స్వగృహానికి వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.











## కన్నులపండువగా కార్తీక దీపోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా దీపాలంకరణ చేశారు. 108 దీపాలతో ఏర్పాటు చేసిన నందీశ్వర శివున్ని భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి దీపాల ఒత్తులు వెలిగించి ఆలయ ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు వైభవంగా జరిగాయి. దేవాలయ ప్రాంగణం హర హర మహాదేవ శంభో శంకర ఓంకార నాదంతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో పూజలో కూర్చున్న దంపతులు దూడల రమేష్ శోభారాణి భక్త బృందం లగిశెట్టి పద్మావతి, దూడల నిషిత, తూముకుంట్ల వెంకట నర్సింహారెడ్డి, పెండ్లి సత్తిరెడ్డి, దోసపాటి శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, గట్టు రాధాకృష్ణ, అయిత జయరాములు, లకావత్ స్వామి, అనంతరాములు, రాంచంద్రారెడ్డి, తూముకుంట్ల విజయ, పోగుల కవిత,దోసపాటి శ్రీలక్ష్మి, కన్న జ్యోతి, మాదారపు కల్పన, ఆలేటి పద్మ, సంబోజు జ్యోతి, కందాటి సునీత, గూడేల్లి సంధ్య, బోగ మౌనిక, భాగ్యలక్ష్మి, స్వర్ణలత, నిరోషా తదితరులు పాల్గొన్నారు.



## ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళలో కాంగ్రెస్ ప్రచారం కొత్త ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలని కోరుతూ బోరాబండా డివిజన్‌లోని సరోజిని నగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , స్థానిక ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచారు. సాధారణ రాజకీయ పద్ధతులకన్నా భిన్నంగా సరోజిని నగర్‌లో బట్టలు ఐరన్ చేస్తూ, ప్రజలతో కలిసిపోతూ, వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అక్కడి ప్రజల మనసులు గెలుచుకున్నారు. ప్రచారంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి అమ్మ చేయి గుర్తుకు మీ వోటు వేసి, మన నవీన్ యాదవ్ అన్నను బారీ మెజారిటీతో గెలిపించండి, కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతి ఓటును కాంగ్రెస్‌కి వేయించాలంటూ మనందరం కలిసికట్టుగా కష్టపడదాం అని పిలుపునిచ్చారు. ప్రచారంలో సరోజిని నగర్ ప్రాంత మహిళలు, ముస్లిం సోదరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే ఆత్మీయ స్వాగతం పలికారు.





## గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- కల్లు గీత కార్మిక సంఘంరాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి

**చేర్యాల, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారంలో కల్లు గీత కార్మికులకు ఎన్నో రకాల హామీలు ఇచ్చారని, కానీ ఇంతవరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని ప్రైవేట్ పంక్షన్ హాల్ లో కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటి సమావేశం కోహెడ కొమురయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గోపి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. బతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాడి చెట్లు ఎక్కుతున్నారని అన్నారు. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారు. వీరికి ఇస్తామన్న ఎక్సిగ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా ఇరవై వేలు మించ లేదని ఈ విధంగా ఇస్తే 10 ఏళ్లు గడిచినా అందరికీ అందవని ఎద్దేవా చేశారు. వృత్తి చేసే వారందరికీ తక్షణమే సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పెన్షన్, ఎక్సిగ్రేషియా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోహెడ కొమురయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు అనగొని నర్సింలు, ఆకుల కనకయ్య, పోతుగంటి లింగం, కోల సత్తయ్య, రావుల కమలాకర్, గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, తాళ్ళపల్లి రాజు, గణబోయిన నర్సింలు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నవీన్, పవన్, మంతపురి శ్రీకాంత్, పొన్నం రాజు, యూత్ అధ్యక్షుడు ఆకుల ప్రదీప్, నాచగిని శ్రీనివాస్, చెప్యాల శ్రీనివాస్, కత్తి మల్లేశం, బూడిద చందు, పొన్నం వెంకటయ్య, నరిగొప్పుల లింగం, రమేష్ పాల్గొన్నారు.



## గురుకులాన్ని తనిఖీ చేసిన హనుకొండ కలెక్టర్

**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మీకేమి అనిపిస్తుందో అదే నిజం..

- ఎప్పుడు చెప్పలో అప్పుడే చెబుతా..
- ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడిరచారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.